E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ    డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 29-3 - 2024 పేజీలు : 12

Digital Edition



## కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు..

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు మరో షాక్ తగిలింది. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు అనుమతి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరగా..సీఎం కేజ్రీవాల్ కస్టడీని మరో నాలుగు రోజుల పాటు పొడిగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.





# పచార జోరు.. చేరికల హుషారు

-- మల్కాజిగిరి నియోజకవర్గంలో కప్పదాట్లు
- రాత్రికి రాత్రే మారుతున్న కండువాలు
- చేరికలతో ముగ్గురు అభ్యర్థుల్లో జోష్
- ముఖ్య నాయకులతో భేటీలు.. ప్రచారానికి పదును
- మార్నింగ్ వాక్‌లు, టిఫిన్ బైఠక్, చాయ్‌పే చర్చ
- జోరుగా పర్యటిస్తున్న సునీత, ఈటల, రాగిడి
- గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్

**అల్వాల్, మార్చి 28:**
దేశంలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజిగిరిలో గెలుపు మూడు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 2019 ఎన్నికల్లో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి బంపర్ మెజార్టీతో ఎంపీగా విజయం సాధించారు. సిట్టింగ్ స్థానం కావడంతో ఎలాగైనా గెలిచి నిలవాలని సీఎం రేవంత్ అత్యంత పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే చేరికలకు గేట్లు ఎత్తడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి సమక్షంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారు.




## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో వంద శాతం పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోడంగల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటా శాసనమండలి ఉప ఎన్నిక కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది .

# గ్యారెంటీలు పోయి..గారడీలు షురూ..

-రేవంత్ ఓ లీకు వీరుడు
-ఆయనకు పాలన చేత కావటం లేదు
-మాది పదేండ్ల నిజం- కాంగ్రెస్‌ది వంద రోజుల అబద్ధం
-హస్తానికి ఓటేస్తే కమలానికే లాభం : మల్కాజిగిరి లోక్‌సభ సమీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు
- హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ఆరు గ్యారెంటీలు పక్కకుపోయి, ఆరు గారడీలు షురూ అయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.





## రాజేంద్రనగర్ బిస్కెట్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం..

హైదరాబాద్: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ఓ బిస్కెట్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్‌లో ఉన్న రవి బిస్కెట్ తయారీ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.



చచ్చుబడ్డ 44 ప్రాజెక్టులకు జీవం

# సీఎం రేవంత్‌రెడ్డి సరికొత్త ఎత్తుగడలు




14 మందితో

# కాంగ్రెస్ 8వ జాబితా

-తెలంగాణలో నాలుగు స్థానాలకు ఖరారు
- ఆదిలాబాద్ (ఎస్టీ)- సుగుణకుమారి, నిజామాబాద్
-టి.జీవన్‌రెడ్డి, మెదక్- నీలం మధు, భువనగిరి- చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- మిగిలిన నాలుగు స్థానాలపై 31న నిర్ణయం

-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎనిమిదో జాబితాలో 14 మంది ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసింది. తెలంగాణాలో ఎనిమిది సీట్లు పెండింగ్‌లో ఉండగా నాలుగింటికి హైకమాండ్ ఓకే చెప్పింది. మిగిలిన నాలుగు స్థానాల అభ్యర్థులను గురువారం ప్రకటించే అవకాశాలున్నాయి.

హైదరాబాద్, :సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు కదులుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భారీ, మధ్యతరహాకు చెందిన 44 ప్రాజెక్టులపై నిపుణులు క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీటిపారుదల శాఖ ఈఎన్సీ జనరల్ అనీల్ కుమార్ కడెం ప్రాజెక్టు నుంచి క్షేత్ర స్థాయి పర్యటనకు శ్రీకారం చుట్టారు. కడెం సమాంతర ప్రాజెక్టు అంశాన్ని పరిశీలించడంతో పాటు.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రతిప్రాజెక్టులను అధ్యయనం చేసి వాటి పునరుద్ధరణకు సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నారు. అనేక సంవత్సరాల నుంచి పనులు నిలిచి పోయిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ, కడ్డెం సమాంతర ప్రాజెక్టులకు ఇందులో తొలి ప్రాధాన్యం లభించనుంది.

గత ప్రభుత్వంలో లక్షల కోట్లు ఖర్చు అయినా లక్ష్యం నెరవేరక అనేక సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల విస్తరణ పేరుతో అంచనా వ్యయాలు పెంచిన పరిస్థితి తెలంఆణ వ్యాప్తంగా ప్రాజెక్టుల్లో కనిపిస్తోంది. చిన్నపాటి వరదవచ్చినా ముంపునకు గురికావడంతో పాటు.. ప్రాజెక్టు పైనుంచి నీరు ప్రవహిస్తున్నా, గేట్లు మొరాయించినా నాటిప్రభుత్వం స్పందించక పోవడంతో కడెం ప్రాజెక్టు పరిస్థితి ఇప్పటికీ ఆందోళన కరంగానే ఉంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కడెం ప్రాజెక్టు పునరుద్ధరణతో పాటు.. సమాంతర ప్రాజెక్టు నిర్మించే ప్రతిపాదనలను తెరపైకి తెచ్చింది.

### వరదలకు కడెం అతలాకుతలం..

అయితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ చేపట్టనున్నట్లు ప్రకటించి అంచనావ్యయం నిర్ధేశించినా క్షేత్ర స్థాయిలో పనులు జరగలేదు. 1944లో నాటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కొండలను సరిహద్దులుగా చేసి 25 వేల హెక్టార్లకు సాగునీరు అందించేందుకు గోదావరి ఉపనది కడెంపై బహుళార్థక సాధక ప్రాజెక్టు కడెంను నిర్మించారు. 18 గేట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టు 1958, 1995, 2022లో భారీ వరదలకు అతలాకుతలమైంది. రిపేర్లు జరగకపోవడంతో 2023లో వచ్చిన వరదలకు గేట్లు తెరుచుకోలేక ప్రాజెక్టు పైనుంచి నీరు ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలు తల్లడిల్లాయి.

### తాత్కాలిక రిపేర్లతో సరి..

ఈ నేపథ్యంలో తాత్కాలిక చర్యలు చేపట్టిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగేట్లు బిగించేందుకు నిధులు కేటాయించినా పనులు పూర్తి కాలేదు. అయితే.. నీటి లభ్యత పుష్కలంగా ఉండటంతో సమాంతరంగా మరో ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదిస్తూ ఇచ్చిన మంజూరు అంచనా వ్యయం పెరిగి ?1323. 65 కోట్లకు చేరుకుంది. అయినా.. ఈ సమాంతర ప్రాజెక్టుకు తట్టెడు మట్టి ఎత్తిపోయలేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇంజనీరింగ్ డిజైన్లను పరిశీలించి సీడబ్ల్యూసీకి పంపించగా సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. దీంతో కడెం ప్రాజెక్టుకు సమాంతరంగా ప్రాజెక్టు నిర్మించే అంశాలను డిజైన్లను, భూసేకరణ, కడెం ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం క్షేత్ర స్థాయిలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ బృందాలు ఈఎన్సీ అనీల్ కుమార్ నేతృత్వంలో పరిశీలించాయి.

### సమాంతర బహుళార్థక ప్రాజెక్టు..

కడెం ప్రాజెక్టు డ్యామ్? ఎగువన 51 కిలో మీటర్ల ప్రాంతంలో కుప్తి దగ్గర కడెంకు సమాంతరంగా బహుళార్థక సాధక ప్రాజెక్టు నిర్మించేందుకు అధికార బృందం క్షేత్ర స్థాయి పరిశీలన చేసింది. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ ప్రాంతంలో స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. 5.36 టీఎంసీల సామర్థ్యంతో నేరేడికొండ ప్రాంతంలో కుప్తి దగ్గర ప్రాజెక్టును నిర్మిస్తే కడెం రిజర్వాయర్ ప్రవాహాలు క్రమబద్ధీకరణ చేయవచ్చనే నిపుణుల సలహాలను పరిగణలోకి తీసుకుని ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా, పరిపాలనా పరమైన అనుమతులు తీసుకుని త్వరితగతిన భూసేకరణ చేయనున్నట్లు సంబంధింత అధికారులు తెలిపారు. అలాగే.. కడెం ప్రాజెక్టు గేట్లను ఆధునీకరించేందుకు యుద్ధప్రాతిపాదికన పనులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. కడెంకు సమాంతరంగా ప్రాజెక్టును నిర్మిస్తే ప్రవాహాల క్రమబద్ధీకరణతో పాటుగా 30 నుంచి 40 వేల ఎకరాల భూమి అదనంగా సాగులోకి రానుందని ఇంజనీరింగ్ నిపుణులు తెలిపారు.

## గ్యారెంటీలు పోయి..గారడీలు షురూ..

### ేంవంత్ ఓ లీకు వీరుడు

-ఆయనకు పాలన చేత కావటం లేదు

-మాది పదేండ్ల నిజం- కాంగ్రెస్‌ది వంద రోజుల అబద్ధం

-హస్తానికి ఓటేస్తే కమలానికే లాభం : మల్కాజిగిరి లోక్‌సభ సమీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

– హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ఆరు గ్యారెంటీలు పక్కకుపోయి, ఆరు గారడీలు షురూ అయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పాలన చేతగాకపోవటంతో సీఎం లీకుల మీద ఆధారపడుతున్నారని ఎద్దేవా చేశారు. 'రేవంత్ ఓ లీకు వీరుడు%ొ%' అంటూ అభివర్ణించారు. బీఆర్ఎస్ పాలన అనేది పదేండ్ల నిజమైతే.. కాంగ్రెస్ ఏలుబడి వంద రోజుల అబద్ధమంటూ ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేస్తే, అది అంతిమంగా కమలం పార్టీకే లబ్ది చేకూరుస్తుందని హెచ్చరించారు. 'రానున్న ఎంపీ ఎన్నికలు పదేండ్ల నిజానికి, వంద రోజుల అబద్దానికి, పదేండ్ల బీజేపీ విషపు పాలనకు మధ్య జరుగుతున్న పోటీ, అందువల్ల జాగ్రత్తగా ఆచి, తూచి ఓటేయండి%ొ%' అంటూ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఆ ఎంపీ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే అక్కడి నుంచి టిక్కెట్ ఆశించి భంగపడ్డ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాత్రం దుమ్మా కొట్టారు. సమీక్ష సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ొ% మల్కాజిగిరి ఎంపీ స్థానం నుంచి పోటీకి దిగాలంటూ తాను ముఖ్యమంత్రి రేవంత్‌కు సవాల్ విసిరితే%ొ% ఆయన ఇంత వరకూ స్పందించ లేదని ఎద్దేవా చేశారు. అక్కడ పోటీ చేస్తే ఓడిపోతాననే భయం రేవంత్‌కు పట్టుకుందని వ్యాఖ్యానించారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌కు తిరుగులేదన్న విషయం సీఎంకు తెలుసుననీ, అందుకే ఆయన తన సవాల్‌పైన స్పందించటం లేదన్నారు. సచివాలయంలో లంకెలు బిందెలున్నాయంటూ గతంలో రేవంత్ మాట్లాడారనీ, వాటి సంగతేమోగానీ ఇప్పుడు హైదరాబాద్‌లో నీరు దొరక్క ఖాళీ బిందెలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. మాట్లాడితే రాష్ట్రాన్ని గుజరాత్ మోడల్‌గా తీర్చిదిద్దుతానంటూ ముఖ్యమంత్రి అంటున్నారనీ, గుజరాత్ మోడల్ అంటే గోద్రా హింసా? పేదలపైకి బుల్డోజర్లు తీసుకొస్తారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లటం ఖాయమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌కు చెందిన 30, 40 మంది ఎమ్మెల్యేలతో ఆయన ప్లేటు ఫిరాయించటం ఖాయమని అన్నారు. ఈ అంశంపై సీఎం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. దేశంలో ఆయన తిరగని పార్టీ అంటూ లేదని ఎద్దేవా చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయటాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారనీ, అది అన్యాయమంటూ ఖండించారని గుర్తు చేశారు. కానీ అదే కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తే మాత్రం రేవంత్ స్పందించటం లేదని వాపోయారు. స్కాములు, స్కీములు, ట్యాపింగ్‌ల పేరుతో ఎందుకు డ్రామా లాడుతు న్నాంటూ సీఎంను ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం సంక్షోభంలో చిక్కుకున్నా, కరువు కోరలు చాస్తున్నా ప్రభుత్వానికి పట్టటం లేదని కేటీఆర్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

గజ్వేల్‌లో ఓడి..మల్కాజిగిరికి%ొ% ఈటలపై సెటైర్లు

సమీక్ష సందర్భంగా మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై కేటీఆర్ సెటైర్లు విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో ఓడిన ఆయన ఇప్పుడు మల్కాజిగిరికి వచ్చారంటూ ఎద్దేవా చేశారు. గతంలో హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఆయన సెంటిమెంటుతోనే గెలిచారని అన్నారు. మల్కాజిగిరికి బీజేపీ, ప్రధాని మోడీ ఏం చేశారంటూ ప్రశ్నించారు. ఆ పార్టీకి ప్రజలు ఎందుకు ఓట్లేయాలంటూ నిలదీశారు. కార్పొరేట్లకు రూ.14.50 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన మోడీ, రైతుల రుణాల గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అలాంటి బీజేపీలో ఉన్న ఈటల రైతు రుణమాఫీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు.

బీఆర్ఎస్‌కు రంజిత్ రెడ్డి ద్రోహం

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం ద్వారా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌కు ద్రోహం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమయ్యారు. బీఆర్ఎస్ నుంచి గెలిపించుకున్నాకే రంజిత్ రెడ్డి ఎవరో ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయను అని పార్టీ ముందు అశక్తతను వ్యక్త్యం చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటాను అని చెప్పిన రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు పార్టీ వీడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎదురైన ఫలితమే రంజిత్ రెడ్డికి చవి చూస్తారని హెచ్చరించారు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డిల మనసులు కలిసినంత మాత్రాన, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతారనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సొంతంగా అభ్యర్థిని నిలబెట్టలేదనీ, ఆయా స్థానాల్లో ఆ పార్టీ గెలవడం అసాధ్యమన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలో 13వ తేదీన కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న మంచి మనిషి అని తెలిపారు

## ప్రచార జోరు.. చేరికల హుషారు

-- మల్కాజిగిరి నియోజకవర్గంలో కప్పదాట్లు

– రాత్రికి రాత్రే మారుతున్న కండువాలు

– చేరికలతో ముగ్గురు అభ్యర్థుల్లో జోష్

– ముఖ్య నాయకులతో భేటీలు.. ప్రచారానికి పదును

– మార్నింగ్ వాక్‌లు, టిఫిన్ బ్రైక్, చాయ్‌పే చర్చ

– జోరుగా పర్యటిస్తున్న సునీత, ఈటల, రాగిడి

– గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్

**అల్వాల్, మార్చి 28:**

దేశంలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజిగిరిలో గెలుపు మూడు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 2019 ఎన్నికల్లో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి బంపర్ మెజార్టీతో ఎంపీగా విజయం సాధించారు. సిట్టింగ్ స్థానం కావడంతో ఎలాగైనా గెలిచి నిలవాలని సీఎం రేవంత్ అత్యంత పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే చేరికలకు గేట్లు ఎత్తడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి సమక్షంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారు.

### పాగాకు ఈటల తహతహ

మల్కాజిగిరి కోటపై కాషాయ జెండా ఎగురేయాలని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తహతహలాడుతున్నారు. అభ్యర్థిత్వాన్ని ప్రకటించకముందు నుంచే ఆయన నియోజకవర్గంలో జోరుగా పర్యటిస్తున్నారు. స్థానిక నాయకులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తన విజయానికి దోహదపడుతాయని కమలనాథులు భావిస్తున్నారు. ఈటల రాజేందర్ పేరును మొదటి విడతలోనే ప్రకటించడంతో ఆయన నియోజకవర్గాల వారీగా ముఖ్యనాయకులను కలుస్తూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాలనీలు, బస్తీలు, డివిజన్ల వారీగా ఇంటింటికి తిరుగుతూ మద్దతు కూడగడుతున్నారు. ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగతో కలిసి త్వరలో ప్రచారం చేయాలని భావిస్తున్నారు.

### చేరికలపైనే ప్రధాన నజర్

అభ్యర్థులు ఓ వైపు ప్రచారం నిర్వహిస్తూనే కీలక నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ తమ విజయానికి కృషి చేయాలని కోరుతున్నారు. అదే సమయంలో ఇతర పార్టీలో ఉన్న బలమైన నాయకులను తమ పార్టీలో చేర్చుకునేందుకు తీవ్ర యత్నాలు చేస్తున్నారు. తమ 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి భావిస్తున్నారు. నియోజకవర్గంలోని మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను కలుస్తున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఇతర సీనియర్ నాయకులతో కలిసి తన విజయం కోసం పనిచేయాలని కోరుతున్నారు. సర్కిళ్ల వారీగా పట్టున్న నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నాలు ప్రారంభించింది.

### పదేళ్ల పాలనను వివరిస్తున్న బీఆర్ఎస్

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పార్లమెంట్ పరిధిలోని మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీనగర్, మేడ్చల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడంతో ఈజీగా విజయం సాధిస్తానని ధీమాగా ఉన్నారు. ఎమ్మెల్యేలతో కలిసి స్థానికంగా పర్యటిస్తున్నారు. ప్రధానంగా కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పోల్చిచూడాలని ఓటర్లను కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నదని, గ్యారెంటీల పేరుతో మభ్యపెడుతోందని విరుచుకపడుతున్నారు.

## కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు..

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు మరో షాక్ తగిలింది. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు అనుమతి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరగా..సీఎం కేజ్రీవాల్ కస్టడీని మరో నాలుగు రోజుల పాటు పొడిగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈడీ స్వాధీనం చేసుకున్న సీఎం ఫోన్ పాస్ వర్డ్ లను ఆయన చెప్పడం లేదని.. అందులో కీలకమైన సమాచారం ఉందని.. ఆ ఫోన్లను ఫోరెన్సిక్ కు పంపినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. ఆ రిపోర్ట్ ఆధారాలు చాలా కీలకమని వారు అభిప్రాయపడ్డారు. కాగా ఈ రోజు ఉదయం.. లిక్కర్ స్కాం కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న కస్టడీలో ఉన్న ఆయన సీఎం పదవి నుంచి తొలగించాలని వేసిన పిటిషన్ పై హైకోర్టు విచారించింది.

ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. ఆ పిటిషన్ ను తోసిపుచ్చింది. ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగించే అంశం తమ పరిధిలోకి రాదని.. ఇది పూర్తిగా రాజకీయాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో తాము జోక్యం చేసుకోలేమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసిన కొన్ని గంటలకే.. కస్టడీ పొడిగిస్తూ.. కేజ్రీవాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది.

## 14 మందితో కాంగ్రెస్ 8వ జాబితా




తెలంగాణలో నాలుగు స్థానాలకు ఖరారు

- ఆదిలాబాద్ (ఎస్టీ)- సుగుణకుమారి, నిజామాబాద్
- టి.జీవన్‌రెడ్డి, మెదక్- నీలం మధు, భువనగిరి- చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- మిగిలిన నాలుగు స్థానాలపై 31న నిర్ణయం

-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎనిమిదో జాబితాలో 14 మంది ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసింది. తెలంగాణాలో ఎనిమిది సీట్లు పెండింగ్‌లో ఉండగా నాలుగింటికి హైకమాండ్ ఓకే చెప్పింది. మిగిలిన నాలుగు స్థానాల అభ్యర్థులను గురువారం ప్రకటించే అవకాశాలున్నాయి. బుధవారం నాడిక్కడ ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం జరిగింది. సమావేశంలో తెలంగాణ, జార?ండ్, ఉత్తరప్రదేశ్, గోవా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారుపై చర్చించారు. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు గానూ మొదటి రెండు జాబితాల్లో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కేవలం 15 నిమిషాల్లోనే తెలంగాణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎనిమిది స్థానాలపై ఈ సమావేశంలో చర్చించి నాలుగింటిని ఖరారు చేశారు. జాబితా ఆధారంగా సామాజిక సమతుల్యం, గెలుపోటము లు, సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలపై సవివరంగా ఆరా తీశారు. నాలుగు స్థానాలపై ఏకాభిప్రాయం రాగా, నాలుగు స్థానాలపై నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వచ్చినట్లు తెలిసింది. కొన్ని స్థానాలకు సంబంధించి ఇన్‌చార్జ్ దీపా మున్షి, సీఎం రేవంత్ రెడ్డి ఒకరి పేరు ప్రస్తావించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు మరొకరి పేరును తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. దీంతో ఎవరి వర్గానికి వారు మద్దతుగా నిలవడంతో నాలుగు స్థానాలపై నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఈనెల 31న మరోసారి భేటీ కావాలని నిర్ణయానికి వచ్చింది.

### ఖర్గే, సోనియాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ%ొ!

%సీఈసీ భేటీ అనంతరం రాష్ట్ర నేతలతో అధిష్టాన పెద్దలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సమావేశంలో భిన్నాభిప్రాయాలు రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో విడివిడిగా చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గోవా, జార?ండ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ కు సంబంధించిన అభ్యర్థుల ఎంపికపై బుధవారం సీఈసీ భేటీ జరిగింది. అయితే ఆ రాష్ట్రాలకు సంబంధించిన సమావేశాలు పూర్తికాగానే ఆ రాష్ట్ర నేతలు ఏఐసీసీ నుంచి వెళ్లిపోయారు. కానీ తెలంగాణకు సంబంధించిన నేతలు మాత్రం%ొ%మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీతో సమావేశం అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో అధిష్టానం నేతల్ని బుజ్జగించినట్లు తెలిసింది. అయితే తొలుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీటింగ్ నుంచి బయటకు రాగా%ొ% మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. కాసేపటికి బయటకు వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సంబంధిత నేతలు మాత్రమే మాట్లాడుతారంటూ వెళ్లిపోయారు. ఇక ఏఐసీసీ కార్యాలయం నుంచి సోనియా గాంధీ వెళ్లిన తర్వాత కూడా సీఎం రేవంత్ అక్కడే ఉన్నారు. కాసేపు ఆగి పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేతో సీఎం మంతనాలు జరిపారు. చివరిగా రాత్రి 8:20 కి ఏఐసీసీ నుంచి నేరుగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ బయలు దేరి, అక్కడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో వంద శాతం పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోడంగల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటా శాసనమండలి ఉప ఎన్నిక కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది . ఈ ఎన్నికల్లో 1439 మంది స్థానిక సంస్థల ఓటర్లు ఉన్నారు. వీరిలో 888 మంది ఎంపీటీసీలు, 83 మంది జెడ్పీటీసీలు, 449 మంది కౌన్సిలర్లు 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఈ ఎన్నికలలో మొత్తం ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు..వంద శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు..

ఇక, ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏప్రిల్ రెండో తేదిన నిర్వహించి అదే రోజు పలితాన్ని వెల్లడిస్తారు..

## రాజేంద్రనగర్ బిస్కెట్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం..



–హైదరాబాద్: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ఓ బిస్కెట్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్‌లో ఉన్న రవి బిస్కెట్ తయారీ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. క్రమంగా అవి ఫ్యాక్టరీలోని మూడు అంతస్థులకు వ్యాపించాయి. దీంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## :బోళ్ళ సుదర్శన్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో గురువారం.మండల కేంద్రంలోని %జచీ% రెడ్డి కాంప్లెక్స్ లో మండల పదాధికారుల సమావేశంను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ గెలుపు కొరకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆయనఅన్నారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు,కావున తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో లేని %దీ=వా% కు ఓటు వేసిన ,రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో హామీలు నెరవేర్చు తానని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటు వేసిన ఓటు వృధా అవుతుంది కావున భువనగిరి పార్లమెంట్ ప్రజలు బీజేపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ కు ఓటు వేసి గెలిపించాలని అని అన్నారు, ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్. లోడే లింగస్వామి, ఉపాధ్యక్షులు డోగుపర్తి సంతోష్, గంగాదారి దయాకర్, వట్టిపల్లి సంతోష్, కోశాధికారి అప్పిశెట్టి సంతోష్, మండల కార్యదర్శి మందుల నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంతం రామచంద్రం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వేలిమినేటి వెంకటేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చిన్నం అంజమ్మ ,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బొలుగుల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు



## చర్ల మండల సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

చర్ల మండలం బిఎస్ రామయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా సెక్రటరీ కామ్రేడ్ అన్నవరపు కనకయ్య . నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ వెంకటేశ్వర్లు చర్ల మండల ఇన్చార్జి కె బ్రహ్మచారి ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల పార్టీ సెక్రటరీగా ఉన్న కారం నరేష్ రిలీవ్ అయినందువలన నూతన మండల కార్యదర్శిగా మచ్చారామారావుని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి ని ఒడించటమే సీపీఎం కర్తవ్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. నూతన కార్యదర్శి గా ఎన్నికైన మచ్చ రామారావు ను అభినందించారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు. కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ పెరుగుదల కోసం పనిచేయాలని కోరారు.ని సమావేశంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బందెల చంటి, పొడుపు గంటి సమ్మక్క, పామర్ బాలాజీ సింగ్, శ్యామల వెంకట్, తాటి నాగమణి, దొడ్డి హరినాగ వర్మ .తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ ఇప్పించాలని సెక్యూరిటీ గార్డ్ లు వినతి పత్రం.



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

20 సంవత్సరాలుగా సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న మాకు కాంట్రాక్టర్ ద్వారా ఖాకీ యూనిఫామ్ ఇప్పించాలని న్యాయవాది, సామజిక కార్యకర్త కర్నె రవికి వినతి పత్రం అందజేశారు. గురువారం ఉదయం మణుగూరు మండలం లోని రవి న్యాయవాది కార్యాలయం లో సింగరేణి ఏరియా నందు ఎస్ %ఓ% పీసీ డిపార్ట్మెంట్ లో గత 20 సంవత్సరాలుగా సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని, యూనిఫామ్ కోసం అధికారులకు,నాయకులకు పలు మార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.సెక్యూరిటీ టెండర్, మ్యాన్ పవర్ ఏజెన్సీ టెండర్ దక్కిన కాంట్రాక్టర్ ద్వారా ఉచిత ఖాకీ యూనిఫాం ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ కొత్త టెండర్ల కాంట్రాక్టర్ తో సింగరేణి అధికారులు తో మాట్లాడి ఖాకి యూనిఫామ్ ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ టెండర్ లో కొంతమంది సింగరేణి గార్డ్స్ ఆ కాంట్రాక్టర్ కి మాయ మాటలు చెబుతూ మా పర్మినెంట్ గార్డ్స్ తో బాటు వారికి యూనిఫామ్ ఏ విధంగా ఇస్తారు. అని ఆ కాంట్రాక్టర్ కి మాయ మాటలు నేర్పుతున్నారు.అని కర్నే రవి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాము,వి.శ్రీనివాస్,పి.సుదీర్,వీరబాబు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సంపత్,సతీష్,మధు,సుజిత్,రవి, కటేశ్వర రావు పాల్గొన్నారు.

## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు నియామకం



ప్రజా గొంతుక న్యూస్/ మంథని/ మార్చ్ 28

మంథని బార్ అసోసియే షన్ అధ్యక్షుడిగా బుధ వారం కెవిఎల్ఎన్ హరి బాబు ఈ ఎన్నికతో పదవసారి ఎన్నికయ్యారు.

మంథని బార్ అసోసియే షన్ ప్రధాన కార్యదర్శిగా ముస్కుల సహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రఘోతం రెడ్డి, సహాయ కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధి కారిగా అంజనేయులు, లైబ్రరీ కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, సాంస్కృతిక కార్యదర్శిగా కటకం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.

## భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన గురువారం జరిగినది ఈ సమావేశానికి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవడానికి ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల.సమావేశంలో మాట్లాడుతూ అన్నారు భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని నల్గొండ అభ్యర్థి జై వీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు అన్నారు ఈ సమావేశంలో రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య సుదర్శన్ రమేష్ నాగరాజు.మంటి లింగయ్య లింగారెడ్డి భరత్ తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులుగా మంటి లింగయ్య నియామకం



మార్చి 28 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులుగా మంటి లింగయ్య ను నియమిస్తూ నియామక పత్రం గురువారం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస గౌడ్. నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంటి లింగయ్య మాట్లాడుతూ. నా నియామకం సహకరించిన మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు. కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారుల ఫోరంకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్




ప్రజా గొంతుక మార్చి 28 దేవరకొండ ప్రతినిధి

సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ

చందంపేట మండలంలోని కంబల పల్లి గ్రామానికి చెందిన బద్దెల సత్యనారాయణ యాదవ్ కుమార్తె ఐశ్వర్య(తేజస్విని) - అనిల్ కుమార్ యాదవ్ వివాహా మహొత్సవ వేడుక దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన లిదేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ జాల నర్సింహ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ , పీసీసీ మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్ , పి ఏ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ ,దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య ,మండల ప్రజాప్రతినిధులు, యువకులు, సోషల్ మీడియా వారియస్, తదితరులు పాల్గోన్నారు.

## పట్టు పంచ,పట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ..



ప్రజా గొంతుక మార్చి 28 దేవరకొండ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ

చింతపల్లి మండలం ఉప్పర పల్లిలోని మెండే పర్వతాలు కుమార్తె కుమారులు,పట్టు పంచ,పట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ , మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల వెంకటయ్య గౌడ్ , పిసిసి మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , ఎంపిటిసి బిక్కు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్ ను సన్మానించిన కళాశాల యాజమాన్యం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో గత 9 సంవత్సరాలుగా భౌతిక శాస్త్ర ఆధ్యాపకునిగా విధులు నిర్వహిస్తు,అంకితభావంతో పనిచేస్తున్న బదినపల్లి వంశీకృష్ణ ఇటీవల ప్రకటించిన గురుకుల జూనియర్ లెక్చరర్ ఫలితాలలో ఉద్యోగం సాధించినందున,సన్మానించి,చిరు జ్ఞాపికను అందజేసిన జ్ఞానోదయ కళాశాల ప్రిన్సిపల్ బండారు సుమన్ రావు.ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు చిలువేరి సురేష్,తాటికొండ నాగరాజు,పూడూరి గంగ స్వామి,చంద్రగిరి,భార్గవ్, బోడ నాగరాజు,కొత్తపెల్లి వినోద్ పాల్గొన్నారు.

## నిషేధిత సిపిఐ మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు మరియు మావోయిస్టు కొరియర్ అరెస్ట్



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 151 బి ఎస్ సి ఆర్ పి ఎఫ్ మరియు 204 బి ఎన్ కోబ్రా పోలీసులు దుమ్ముగూడెం మండలం ములకనపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహించిన సంయుక్త కూంబింగ్ ఆపరేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ కిష్టారం ఎల్ వో ఎస్ డిప్యూటీ కమాండర్ మరియు ఒక మావోయిస్టు కొరియర్ ను అరెస్టు చేయడం జరిగింది.అరెస్ట్ కాబడిన వ్యక్తుల వివరములు :

పుట్టం మున్నా సన్నాల్, తండ్రి. ఉర, 35 సం.కిష్టారం ఎల్ వో ఎస్ డిప్యూటీ కమాండర్, పూస్నార్ గ్రామం, గంగలూరు పిఎస్ పరిధి, బీజాపూర్ జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రం.జాడి పెద్దబ్బాయి, తండ్రి. వీరస్వామి, 26సం, మావోయిస్టు పార్టీ కొరియర్, ఉప్పేడు వీరాపురం గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా.

వీరు ఎస్ ఎల్ ఆర్ ఆయుధాన్ని కలిగి ఉండి ఇతర మావోయిస్టు దళ సభ్యులతో కలిసి అనేక విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నారు.ఇద్దరు నిందితుల వద్ద నుండి ఒక బ్యాగు, పది జిలెటిన్ స్టిక్స్, రెండు ఎలక్ట్రిక్ డిటోనేటర్లు,మావోయిస్టు కరపత్రాలు స్వాధీనం చేసుకోవడమైనది. అరెస్ట్ కాబడిన నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించడం జరుగుతుంది.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సహకరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, అమాయకపు ఆదివాసీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## మూడు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దు సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాచలం. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్ మూడు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అంతరాష్ట్ర సరిహద్దు సమావేశం నిర్వహించారు.ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం సరఫరా ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున మూడు రాష్ట్రాల ఎక్సైజ్ అధికారుల సమన్వయంతో మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం ఐటిసి గెస్ట్ హౌస్ లో జరిగిన ఈ సమావేశంలో మూడు రాష్ట్రాలకు చెందిన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రామ లింగేశ్వరుడి
# హుండీ ఆదాయం 4,30,221 రూపాయలు

ఆలయ ధర్మకర్త %డ% చైర్మన్ యం. రవీందర్ రావు

కార్యనిర్వహణ అధికారి శివకుమార్

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ రాయికల్ రామేశ్వరం గ్రామంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. లక్షల సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా లక్షల సంఖ్యలో భక్తులు షాద్ నగర్ నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శివరాత్రికి ఏటా బ్రహ్మోత్సవాలు చేయడం సంప్రదాయంగా వస్తుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందన్న విశ్వాసంతో అత్యధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ బ్రహ్మోత్సవాలను నిర్వహించింది.

**8 ఫిబ్రవరి 2024 నుండి 28 మార్చి 2024**

ఈ బ్రహ్మోత్సవాలకు లక్షల మంది భక్తులు హాజరయ్యారని ఆలయ కమిటీ కార్యనిర్వణధికారి శివకుమార్ చెప్పారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ రామలింగేశ్వరుడికి వచ్చిన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించడం జరిగిందని తెలిపారు. దాదాపు 50 రోజుల తర్వాత హుండీ ఆదాయం లెక్కించడం జరిగిందని మొత్తం 4,30,221 రూపాయలు భక్తులు సమర్పించారని ఆలయ ధర్మకర్త %డ% చైర్మన్ యం. రవీందర్ రావు ,



కార్యనిర్వణధికారి శివకుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ , రాయికల్ మోహన్ రెడ్డి , జయతీర్థ , ఎల్లారెడ్డి , చక్రం రెడ్డి , దేవాలయ సిబ్బంది మాధవులు , నర్సింలు గౌడ్ , శీను తదితరులు పాల్గొన్నారు.

# నా భూమికి పట్టా పాస్ బుక్ ఇవ్వండి సారు....!





## -విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

నా భూమిని సేద్యం చేసుకుంటున్నా పట్టా పాస్ బుక్ లేదని రెవెన్యూ అధికారులు స్పందించి పట్ట పాసుబుక్కు ఇప్పించగలరని రైతు తన భూమి వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు ప్లెక్సీ తో చేరుకొని సంబంధిత రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

**భూమి వద్దకు వెళ్లి విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు**

బచ్చన్నపేట తహసిల్దార్ విశాలాక్షి వెంటనే స్పందించి భూమి సర్వే నెంబర్ 161,162 నెంబర్లో గల వారి చుట్టుపక్కల వివరాలను తెలుసుకొని మోకా ఎంక్వయిరీ చేయవలసిందిగా ఆదేశించారు.

డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐలు సంబంధిత సర్వే నెంబర్ల భూమి వద్దకు వెళ్లి రైతు పోచయ్య వద్ద ఉన్న పత్రాలన్నీ పరిశీలించి వారి యొక్క వాంగ్మూలంను లిఖితపూర్వకంగా రాసుకున్నామని ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలియజేస్తామన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోకొన్నే గ్రామానికి వృద్ధ రైతు పోశయ్య మాట్లాడుతూ 60 సంవత్సరాల నుంచి 161 ,162 సర్వే నంబర్లు లలో తనకు ఉన్న భూమిలో వ్యవసాయ నిమిత్తం (కందులు జొన్నలు ఉలువలు వేసుకొని నా కుటుంబాన్ని పోషించుకునే వాన్ని అని...)నేను నా జాగా నాలుగు ఎకరాల భూమిని పాసుబుక్ చేయమని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ, తిరిగాను అయినా ఫలితం లేకుండా పోయింది..గతంలో కూడా నేను అప్పటి వీఆర్వోను కలిస్తే డబ్బులు ఇవ్వమని అడగడంతో ఆ డబ్బులు నా దగ్గర లేకపోవడంతో అట్టి భూమిని నా పేరు మీద చేయలేదని ఆ రైతు తెలిపారు. ఆ స్తోమత లేక అనేకసార్లు మండల ఆఫీసులో అప్లికేషన్లు పెట్టుకున్నాను.ఇప్పుడు నా దగ్గర 1988లో కౌలుకు తీసుకున్న పత్రాలు ఉన్నాయని, ఇంకా కొన్ని ఆధారాలు మా చిన్న కొడుకు దగ్గర ఉన్నాయి.. రెండు రోజులు గడివిస్తే అవి కూడా తీసుకువచ్చి మండల ఆఫీసులో సబ్మిట్ చేస్తానని తెలిపారు. గత 60 సంవత్సరాల నుండి నేనే కాస్త లో ఉన్నానని ఇట్టి భూమిని నేనే సేద్యం చేశాను కానీ ఈ మధ్యలో నా భూమిలో కనీలు పాతారని వారిని ఎందుకు పాతారని అడగగా నీ కొడుకుని ఎక్కడున్నారు..నీ భూమి ఎక్కడుంది.? అని కొంతమంది బెదిరించారని రైతు పోచయ్య రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వంలో నాకు న్యాయం జరగలేదని ఇప్పుడు





కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా న్యాయం చేస్తాదని నమ్మకంతో ఉన్నానని రైతు పోచయ్య మనుమడు బొడ్డు ప్రవీణ్ లు రెవెన్యూ అధికారులకు తెలిపారు.

# జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు సాగర్ నీటి నిలువలు తెలియకుండా మాట్లాడుతున్నారు

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్

ప్రతినిధి మంద అశోక్

సాక్షాత్ కేసీఆర్

ప్రకటించిన నష్టపరిహారానికి దిక్కులేదు

మీరు రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పంటలు ఎండిపోయి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుంటే ఐదేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండి ఏనాడు మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరిశీలన చేయలేదని కానీ నేడు ఆయన ఎండిపోతున్న పంటలు పరిశీలించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు.గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పై తీవ్రంగా మండిపడ్డారు.సాక్షాత్తు ఒకప్పటి మాజీ సీఎం ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ బోనకల్ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి వెళ్లి ఎకరాకు 10000 నష్టపరిహారం అందిస్తానని రైతులను బీఆర్ఎస్ మోసం చేసింది నిజం కాదా అన ప్రశ్నించారు.మీరు అన్నట్లుగా మండలంలో మొక్క జొన్న నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు అందించినట్లు మీరు నిరూపిస్తామంటే బహిరంగంగా దాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు.వర్షాలు లేక సాగర్ నీటి సామర్థ్యం తగ్గిపోయిన విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలిసిందే,కానీ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరు చూసి వారికి పుట్టగతులు ఉండవని తెలిసే అనవసర మాటలు మాట్లాడుతున్నారన్నారు.

వ్యవసాయశాఖ అధికారులు రైతులకు మినుము,పెసర లాంటి పంటలు వేసుకోవాలని సూచించిన కొంతమంది రైతులు వారికి ఉన్న బావులు బోర్లతో మొక్కజొన్నను సాగు చేసుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు చేస్తామన్నట్లుగానే,మొదటి 100 రోజుల్లోనే ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, మహిళలకు మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలెండర్,ఇందిరమ్మఇండ్లు,రైతు భరోసా లాంటి వాటిని ఇప్పటికే ప్రజలకు అందజేశామని అన్నారు. ఎర్రుపాలెం,మధిర మండలాలకు సాగర్ నీటి కొరత లేకుండా మల్లు భట్టి విక్రమార్క కృషితోనే రెండవ జోన్ లోకి ఆ రెండు మండలాలను తీసుకురావడం జరిగింది అన్నారు.అందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 800 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన విషయం గుర్తు చేశారు.అప్పుడు ఇప్పుడు రైతును రాజు చేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని కీర్తించారు. మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మండలం ప్రగతి బాటలో నడిపేందుకు



పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ ఎలక్షన్ అనంతరం రాష్ట్రంలో బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు. ఆల్రెడీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ను ప్రజలు తరిమికొట్టారని పేరు మార్చుకొన్న బీఆర్ఎస్ కు కూడా అదే గతి పడుతుందని అన్నారు.ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## యుపిఎస్ స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక /న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు

నల్లగొండ జిల్లా అనుముల మండలం పేరూరు గ్రామంలో యుపిఎస్ స్కూల్లో మరియు అంగన్వాడి సెంటర్లో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. చిన్నారులు వివిధ వేషాధారణలతో అందరిని అలరించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సాయి శ్రీ , స్వర్ణలత, వనజ కుమారి, సోనీ, ఆశ వర్కర్ మంగమ్మ,చిన్నారుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే..




షాద్ నగర్ పట్టణంలో ఠాగూర్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

ఠాగూర్ హై స్కూల్లో యూకేజీ పూర్తి చేసుకున్న సంద ర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వ హించారు. గురువారం ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. విద్యార్థులు టెక్నాలజీకి ఎక్కువ సమయం కేటా యించరాదని అవసరమైన మేర మాత్రమే సమయం కేటాయించాలని ఎక్కువ సమయం కేటా యించడం వల్ల వారి ఆరోగ్యం, ఆలోచన శక్తి, సమయం వృథా అవుతాయన్నారు. నేటి రోజుల్లో టెక్స్ట్ బుక్స్కు బదులు టెక్నాలజీని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, వారిని పర్యవేక్షిస్తూ సక్రమ మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రు లపై ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి మాట్లాడుతూ విద్యా ర్థులు తమ తల్లిదండ్రులు గర్వించే స్థాయికి ఎదుగుతారని అభిలా షించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా: శ్రీ కళా ఫంక్షన్ హాల్ తుమ్మడం నందుఅనుముల మండలం,పాలెం గ్రామ వాస్తవ్యులురావుల మల్లయ్య యాదవ్ కుమార్తె మౌనిక – సాయికుమార్ యాదవ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.పెద్దలు ,రావుల చిన భిక్షం యాదవ్,చల్లా కోటేష్ యాదవ్,నర్సింహ చారి,లింగయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత- రాజశేఖర్




పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి జువ్వాడి నర్సింగరావు ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు నయీమ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్పల్లి సత్యం రావు కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం నాయకులు ఎంబెరి సత్యనారాయణ మ్యాకల నర్సయ్య ఆడెపు మధు శీలం వేణుగోపాల్ సోగ్రాభి నేమూరీ భూమయ్య రంజిత్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు....

మండల కేంద్రానికి చెందిన గాలి శ్రీనివాస్ గౌడ్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి ఆశీర్వదించారు ఎమ్మెల్సీ తో పాటు గుర్రంపోడు జడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్ సీనియర్ నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి గుండెబోయిన కిరణ్ నగేష్ గౌడ్ నరసింహారావు రామలింగం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


## కోరుట్ల లో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా పూలమాలవేసి శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు మ్యాకల నర్సయ్య నేమూరి భూమయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి పూల బొకేలు అందజేసిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జగిత్యాల పట్టణ జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతం రెడ్డి, ఇంద్రాల హరీష్,నక్క రాహుల్ ,వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ సీతారామాంజనేయ గుడి నిర్మాణ పూజ ప్రారంభోత్సవం



### -భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలో పాల్గొన్న కిషన్ నగర్ గ్రామస్తులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోనీ కిషన్ నగర్ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ గుడి నిర్మాణ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరూ గుడి నిర్మాణం ఎలాంటి ఆటంకాలు, ఆర్థిక సమస్యలు లేకుండా ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో దిగ్విజయంగా గుడి నిర్మాణం పూర్తి చేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో ఎం శంకర్ రెడ్డి , ఎం బుచ్చిలింగం గౌడ్, ఎస్ రామయ్య యాదవ్ , నల్ల నరసింహులు ,కే వెంకటేష్ గౌడ్, కె అశోక్ , సాలె లింగం, నల్ల చిన్నయ్య , బుచ్చిరెడ్డి , ఎల్ అంజయ్య, కె బ్రహ్మాచారి , వడ్ల శ్రీనివాస్ ,ఎం ప్రకాష్ గౌడ్ , సి శ్రీనివాస్ గౌడ్,ఎస్ కుమారస్వామి ,వి లక్ష్మయ్య , వడ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం వేసవి ఎండల నుండి ప్రజల దాహార్తిని తీరుస్తున్న సినీ నటుడు

### -పలు సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న బిజెపి యువ నాయకుడు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

భగ భగ మండే భానుడి సెగలకు కుదేలైపోయే ప్రాణులు ఎన్నో,

అందులో వేసవి తాపాన్ని కూడా లెక్కచేయక రెక్కాడితే గాని డొక్కాడని, మధ్యతరగతి జీవితాల గురించి వేరే చెప్పక్కరలేని పరిస్థితి. మన సమ సమాజంలో పురుషులలో పుణ్య పురుషులు ఉన్నట్లు. సేవా తత్పరత కలిగిన స్వార్థ చింతన లేని గొప్ప మనసు గలిగిన వారు కొందరే ఉంటారు. వారిలో ఒకరిగా మన షాద్ నగర్ వాస్తవ్యుడు సినీ నటుడు ఆర్ ఎన్ రామారావు పల్కు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అదేవిధంగా గురువారం నుండి ప్రయాణీకుల , కర్షకులు, కార్మికులు, పేద, ధనిక తేడా లేక వేసవి తాపాన్ని కొంత మేరకైనా తీర్చగలిగి తన వంతు సేవ చేయాలన్న శుభ సంకల్పంతో

వారి తండ్రి జ్ఞాపకార్థం (మని సేట్ ),మండు వేసవి లో మంచు దొరికినట్టు చల్లని నీరు అందించాలని నిర్ణయించి వారి స్నేహ బృందం తో కలిసి చల్లని త్రాగునీరు వితరణ కార్యక్రమం షాద్ నగర్ బస్ డిపో, వినాయక పూల దుకాణం (కుమార్) వద్ద చేపట్టినారు.ఆర్ ఎన్ రామారావు ఇది వరకే చాలా సేవా - అన్న వితరణ కార్యక్రమాలు నిస్వార్థమ్ గా హంగు ఆర్భాటాలు లేకుండా సమాజానికి తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు.వేసవిలో వసంతంలా అక్కడ నీరు సేవించి దాహార్తి తీర్చుకున్న వారు దీవెనలు అందుకుంటున్నారు.తన తండ్రి ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని కోరుకుందాం



## రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

28.03.2024 గురువారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి,. రాయికల్ సంఘ ఆవరణలో చైర్మన్ శ్రీ ఏనుగు మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 01.04.2023 నుండి 25.03.2024 వరకు జమ ఖర్చుల వివరాలు సమర్పించడం జరిగింది,

ఈ సమావేశంలో ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ 2022-23 సం. నికి గాను 10% డివిడెండ్ సభ్యుల ఖాతా జమ చేయడం జరిగింది అని తెలిపారు.

అలాగే ముగ్గురు సంఘ సభ్యులు మరణించినందుకు గాను దహన సంస్కారాల నిమిత్తం ఒక్కరికి 10000 రూపాయల చొప్పున 30000 ఈ సమావేశంలో ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ మేనేజర్ మార్కండేయ, పాక్స్ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్స్ కుర్మ రాము, కొల్ల నారాయణ, పాలడుగు నరహింహ రెడ్డి, , గుండ నరేష్, భేతి లక్ష్మి, మండల వసంత, బోడ భూమరాజం,సీఈఓ ఎలిగిటి రవికుమార్, అసిస్టెంట్ సీఈఓ జగదీష్, మరియు సంఘ సిబ్బంది, రైతులు తదితులు పాల్గొన్నారు



## చామలకిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వడం శుభపరిణామం

### -జిల్లా జాయింట్ సెక్రటరీ పాశం స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ను కేటాయించడం మంచి శుభ పరిణామం అని జిల్లా జాయింట్ సెక్రెటరీ పాశం స్వామి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీకి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు సీనియర్ నాయకులకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ కోసం గత 20 సంవత్సరాలుగా సేవ చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు ప్రతి కార్యకర్త కష్టపడి భువనగిరి ఎంపీగా అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన విధంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



## భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి





### - డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం జనగామ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు,జిల్లా నాయకులు దాదాపుగా 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులైన బారాస ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజాస్వామిక హక్కుల కోసం అనేక సందర్భాలలో పోరాటం తెలిపిన ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అధిష్టానం గుర్తించి భువనగిరి టికెట్ ఇవ్వడం జరిగిందని అన్నారు.వారి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కంకణ బద్ధులై పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.10 సంవత్సరాల అహంకారపూరితమైన ప్రభుత్వాన్ని కూలదోచిన కానీ వారికి ఇంకా సిగ్గు లేకుండా ఇంకా ప్రగల్భాలు పలికి ప్రజలను మోసపూరితమైనటువంటి మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని,ప్రజలందరూ వారి మోసాన్ని గ్రహించి అసెంబ్లీ ఎన్నికల్లో సరైనటువంటి గుణపాఠం చెప్పారని,అయినా ఎందుకు ఓడాము ఎందుకు ప్రజలు మమ్మల్ని దూరం పెట్టారో తెలుసుకోకుండా మళ్లీ పనికిరాని అవాక్కులు చివాక్కులు పేలుస్తూ ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది.అనతి కాలంలోనే 6 గ్యారంటీలను విజయవంతంగా పూర్తి చేసి తెలంగాణ ప్రజల హృదయాలలో మర్చిపోలేని చిరస్మరణమైనటువంటి స్థానం సంపాదించుకున్న రేవంత్ రెడ్డి వారి పనితీరు వారు అనునిత్యం ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల క్షేమం కోసం పని చేస్తా ఉన్నారు.అలాంటి మంచి నాయకుడి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని కార్యకర్తలు భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో......**

పెద్దరాంచర్ల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం,ఎల్లంల గ్రామం నుండి జనగామ వీరేందర్ రెడ్డి,జనగామ కౌన్సిలర్ మల్లవరపు అరవింద్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రహీం,మాజీ వార్డ్ మెంబర్ లు పల్లె వెంకటేష్,పల్లె సురేష్,బుర్ర రాజశేఖర్,గ్రామ ఉపాధ్యక్షులు కలకుంట్ల శ్యామ్ యూత్ అధ్యక్షులు అర్జున్,జనగామ మండల ఎంపీటీసీ పోరం అధ్యక్షులు బండ లక్ష్మి వెంకటేష్,కొంతం వెంకటేష్,బిర్రు మధు,అందే సత్యనారాయణ, సబ్బాని పరమేష్ చేరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,చెంచారపు బుచ్చిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి,మండల ఇంఛార్జి లింగాల నర్సిరెడ్డి,సేవాదల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మేడ శ్రీనివాస్,జక్కుల వేణు మాదవ్,జనగామ ఉమాపతి రెడ్డి,బొట్ల నర్సింగరావు,జాఫర్ షరీఫ్,బడికే కిష్టస్వామి,చిర్ర హన్మంతరెడ్డి,బక్క శీను,గోలుసుల దుర్గేశ్,మారబోయిన ప్రకాష్,రహీం పెద్దరాంచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్ సురేష్,వెంకిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్,ఏదునూరి రవి, బిర్రు సత్యనారాయణ, ఈర్ల లక్ష్మణ్,బక్క ప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టచివరి వ్యక్తికి బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలు

## – నర్మెట్ట మండల కన్వీనర్ కొన్నే రాజు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/నర్మెట్ట:

నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆదేశానుసారం మండల కన్వీనర్ కొన్నే రాజు మరియు

కో కన్వీనర్ మెతుకు సిద్దులు ఆధ్వర్యంలో నర్మెట్ట మండలంలోని 17 గ్రామాలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన వారి లబ్ధిదారుల లిస్టును ప్రతి గ్రామ శాఖ బూత్ అధ్యక్షులకు అందజేశారు. అనంతరం మండల కన్వీనర్ రాజు మరియు సిద్దులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దాదాపు ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన వారే ఉన్నారని వారిని మా బూత్ కమిటీ సభ్యులు కలిసి వారు లబ్ధి పొందిన వివరాలను తెలియజేస్తారు అని అన్నారు. ఈసారి కేంద్రంలో పక్కా బిజెపి ప్రభుత్వం రాబోతుంది. కాబట్టి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ప్రజలు ఆలోచించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన భువనగిరి పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కిరణ్, రాజు,మోహన్,దేవేందర్,గోపాల చారి,జహంగీర్,రంగు మురళి, నరసింహ,రాజు,కృష్ణమూర్తి,శ్రీను, నాగేష్,కరుణాకర్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



### పార్థివ దేహానికి నివాళులు

## అర్పించిన మాజీ సి ఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం నల్లగొండ జిల్లా అనుముల మండలం అల్వాల ఎక్స్ రోడ్డు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శీను నాయక్ అకాల మరణం చెందడంతో మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగినది వారి కుటుంబానికి అండగా ఉంటా అంటూ భరోసా చేయడం జరిగినది శీను నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావడంతో మాజీ సీఎల్పీ నేత అతన్ని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి ,శంకర్ నాయక్ ,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ నిర్మటి వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# సొసైటీ సర్వసభ సమావేశం విజవంతం చేయాలి

## –చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సొసైటీ సర్వసభ సమావేశం (కోపరేటివ్ బ్యాంక్ ) విజవంతం చేయాలని చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ నూతనంగా అధ్యక్షులు అయిన తర్వాత చైర్మన్ కనకం మొగులయ్య అధ్యక్షతన ఉదయం 11:00 గంటలకు ఈ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి,తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి విచ్చేయుచున్నారు. కాబట్టి స్థానిక ఎంపీపీ సత్యహరిచంద్ర,డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్,మరియు స్థానిక ఎంపిటిసి ఆనందం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,జిల్లా నాయకులు,మండల నాయకులు హాజరు కావాలని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున కోరినారు.



# ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.

గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,,పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 7 లక్షల 15 వేల 735 మంది ఓటర్లు ఉన్నారని, ప్రతి ఒక్క ఓటరు ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోనేలా ఓటు ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్లను చైతన్యపరిచేందుకు, ఓటింగ్ శాతం పెరిగేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గత ఎన్నికలలో తక్కువ పోలింగ్ నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు

స్వీప్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ లు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న అన్ని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసి వారి ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభలను ఏర్పాటు చేసి ఓటరు నమోదు, వినియోగంపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించే విధంగా కర పత్రాలను పంపిణీ చేయాలని, గ్రామంలోని మహిళలంతా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని, మహిళా సంఘాలచే ర్యాలీల ద్వారా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎం ల ద్వారా ఓటు



ప్రాముఖ్యతను వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సబ్ సెంటర్లలో ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించే విధంగా గోడ ప్రతులను ప్రదర్శించాలని, సెక్స్ వర్కర్లంతా తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఉన్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ సీనియర్ సిటిజన్లు అంతా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోఉన్న వృద్ధాశ్రమాలు, దివ్యాంగుల సంస్థలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 85 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైతే ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని వివరించాలని అన్నారు రామగుండంలో ఉన్న సింగరేణి మైనింగ్ ఏరియా, ఎన్టిపిసి, కేశోరం ఫ్యాక్టరీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ మొదలగు సంస్థల వద్ద పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక ఓటర్ నమోదు, ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ఈ సమావేశంలో ఆర్డీఓలు హనుమా నాయక్, బి. గంగయ్య, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, డి.ఆర్.డి.ఓ. రవీందర్, డి.పి.ఓ. ఆశాలత, డి.ఈ.ఓ.– డి.మాధవి, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఎం.అండ్ హెచ్. ఓ. డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన, పరిశ్రమలశాఖ జిఎం మధుసూదనా చారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో...

## – పెద్దపల్లి ఎమ్మెల్యే దంపతులు..

ప్రజా గొంతుక పెద్దపెల్లి :


పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ. కట్టమైసమ్మ తల్లి మరియు సుబ్రహ్మణ్యస్వామి జంట నాగులు దేవాలయ మూర్తి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఅనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులకు ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, శాలువాలతో సత్కరించి అమ్మవారి ప్రతిమను బహూకరించారుఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి జగదీష్, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,ఉప్పు రాజు, తూముల సుభాష్ రావు, తాండూరి శ్రీమాన్, సయ్యద్ మస్రత్, భుషనవెని సురేష్ గౌడ్, బొడ్డుపల్లి తిరుపతి, కొమ్ము శ్రీనివాస్, అమిరిషెట్టి సతీష్, వేముల రాజు, తూముల మహేష్, గుమ్మడి విజయ్, పరమేష్, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.








# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లాఅమ్మ పంక్షన్ హాల్ తుమ్మడం నందు. తిరుమలగిరి(సాగర్) మండలం,బోయగూడెం గ్రామ వాస్తవ్యులు. కమ్మంపాటి వెంకటయ్య కుమారుడు శంకర్ – పావని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుబోయ గూడెం గ్రామస్తులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి పుస్తే మట్టెలు కానుకగా అందించిన కౌన్సిలర్ దేవరాయ నాగరాజు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీలో పాలబొయిన శివాని వివాహము సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వార్డు కౌన్సిలర్ దేవరాయ నాగరాజు వారి నిండైన మనసుతో ఆడబిడ్డకు పుస్తే మట్టెలు కొరకు రూ. 10021/–(అక్షరాల పదివేల ఇరువై ఒక్క రూపాయలు) అందజేస్తూ "దీర్ఘ సుమంగళీభవ" అని ఆశీర్వదించడం జరిగింది. ఈ సంధర్భంగా పుస్తే మట్టెలు వితరణ చేసిన ఉదారతను చాటిన కౌన్సిలర్ దేవరాయ నాగరాజు కు వధువు తల్లిదండ్రులు పాలబోయిన రేణుక–సిద్దులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పరిధ మహేష్.




ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన పరిద మహేష్ ని నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు గురువారం మండలపార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. తన నియమకానికి సహకరించిన బిజెపి పార్టీకి పార్టీ నాయకులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ గెలుపు కోసం సైనికుడిలా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎల్లబోయిన రవిశంకర్ , చీర గణేష్ , పాములపర్తి నరేష్ , ఎల్లబోయిన భాస్కర్, గణేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లా నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణంలోని సాయి నగర్ టీచర్స్ కాలనీ,హైదరాబాద్ రోడ్డు లో జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నూతన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున లింగయ్య,వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్,జనగామ పట్టణ అధ్యక్షులు శ్రీ తాళ్ల సురేష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గాడి పెల్లి ప్రేమలత రెడ్డి,కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్,పేర్ని స్వరూప,గుర్రం భూలక్ష్మి నాగరాజు,దేవరాయ నాగరాజు,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి,మండల అధ్యక్షులు బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, బొల్లం శారద,జనగామ పట్టణ మండల యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్,దేవునూరి సతీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళితరత్న తిప్పారపు విజయ్ కుమార్,ముస్లిం మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా,చిన్నబోయిన రాజు,నోముల శ్రావణ్,మీడియా ఇంచార్జి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొట్టెల కార్యక్రమంలో చిన్నారిని ఆశీర్వదించిన మారుతి కిరణ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం రాంపూర్ గ్రామంలో గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు చాపల పురుషోత్తం కుమార్తె తొట్టెల కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ పాల్గొని చిన్నారిని మనసారా ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,ఆంజనేయులు,బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, కుసుమ సముద్రం యాదయ్య, వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు,సంగెం శ్రీనివాస్,రఘు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## చామలకిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టిక్కెట్ ఇవ్వడం శుభపరిణామం



కాంగ్రెస్ అధిష్టానం భువనగిరి పార్లమెంట్ ఎంపీ టికెట్ ను టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రకటించిన నేపథ్యంలో వారు భువనగిరి పార్లమెంట్ ఎంపీ స్థానం గెలుపు కోసం వారు ఢిల్లీ నుండి హైదరాబాద్ ఎయిర్ పోర్టు చేరుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి.వారితో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,జిల్లా కార్యదర్శి గంగం నర్సింహా రెడ్డి,నర్మెట్ట మండల కాంగ్రెస్ ఇంచార్జీ లక్ష్మి నారాయణ,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డి,తరిగొప్పుల మండల కాంగ్రెస్ ఇంచార్జీ యాదగిరి గౌడ్,జంగిటి విద్యనాథ్,రాజు, వెంకట్,ప్రకాష్,నియోజకవర్గ ముఖ్య నాయకులు,వివిధ మండలాల నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి



మనోహరాబాద్ 28మార్చ్(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ ప్రాథమిక పాఠశాలను నోడల్ అధికారి వెంకటస్వామి గురువారం సందర్శించారు.బోధన విషయాలకు సంబంధించి పీరియడ్ ప్లాన్,భోదన పరికరాలు,విద్యార్థుల సామర్థాలను పరిశీలించారు.ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జయసుధకు పలు సూచనలు చేసారు.విద్యార్థుల హాజరు,వ్యక్తిగత పరిశుభ్రత వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఐదో తరగతిలో జరుగుతున్న తెలుగు పాఠ్య బోధనను పరిశీలించి,విద్యార్థిని విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టారు.అనంతరము పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి పరీక్షలకు సన్నద్ధంగా ఉండాలని వారికి తెలిపారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి



పాలకుర్తి మార్చ్ 28(ప్రజా గొంతుక )

పాలకుర్తి మండల కేంద్రంలోని మాంగళ్య గార్డెన్,బృదవం గార్డెన్లో పలు వివహమహోత్సవ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు,యూత్ నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు ఉన్నారు.

## క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్



లిపరిగి నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని, ఆయన చూపిన ప్రేమ, కరుణ, శాంతి అనే సుగుణాలను పాటిస్తే మానవ జీవితాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాయని ఆయన అన్నారు. మానవుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ ఇది జీసస్ మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశం అని ఆయన పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధనలు ప్రపంచాన్ని చాలా ప్రభావితం చేశాయని, యేసు శాంతి, కరుణ ప్రేమతో జీవించారని, యేసు జీవన గమనం నేటికి ఆచరణీయమని అన్నారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు.

# ఆగని అక్రమార్కుల ఆగడాలు

క్రీడ ప్రాంగణానికి కూడా వదలని కబ్జాదారులు

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం (కొత్తగూడెం ప్రశాంతినగర్)




తెలంగాణ రాష్ట్రం లోగత ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో స్థలాల సేకరించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు కోసం ఉపాధి హామీ నిధులతో అన్ని వయసుల వారు వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల క్రీడా సామాగ్రి తో పాటు ప్రత్యేకంగా వాకింగ్ ట్రాకులు పిల్లలు ఆడుకునే వస్తువులు కోకో కబడ్డీ వాలీబాల్ లాంగ్ జంప్ వ్యాయామం కోసం సింగిల్ డబుల్ బార్లు ఏర్పాటు చేసిన విషయం విధితమే కానీ దీనికి భిన్నంగా చుంచుపల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో క్రీడ ప్రాంగణం కొరకు మూడు వైపులా సిసి రోడ్డు నాలుగవ వైపు బాలయ్య మరియు ఎస్.కె మహబూబి ఇండ్లు హద్దులుగా నిర్ణయించే 30 గుంటల స్థలాన్ని రెవెన్యూ అధికారులు పంచాయతీ సెక్రటరీకి అప్ప చెప్పడమైనది కానీ ఆ క్రీడా ప్రాంగణంలో కొందరు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపటిన వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల నుండి వాదానలు వినిపిస్తున్నాయి క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన స్థలంలో కొందరు వారికి ఉన్న రాజకీయ అండ ఆర్థిక బలం తో మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న ధీమాతో అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ స్థలంలోని క్రీడా ప్రాంగణాన్ని సైతం వదలకుండా కబ్జాదారులు స్థలాన్ని కబ్జా చేసిన ఇండ్ల నిర్మానాలు చేపట్టిన అధికారులు పట్టించకపోవడంతో ఏ స్థాయిలో అధికారులు మౌనం వెనక అంతరార్థం ఏమిటో నని స్థానికుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనివారి పైన ఎటువంటి చర్యలు చేపడతాలేరని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇకనైనా అక్రమంగా క్రీడా ప్రాంగణంలో ఫెన్సింగ్ వేసి స్థలాలను ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చివేసి పూర్తిస్థాయిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు గ్రామీణ క్రీడాకారులు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

## ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 22వ వార్షికోత్సవం





ప్రజా గొంతుక మార్చి 28 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 22వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములకలపల్లి ఎంపీటీసీ శ్రీమతి మెహర్ మణి,మాజీ జెడ్పిటిసి శ్రీ బత్తుల అంజి పాల్గొనీ.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీటీసీ మెహర్ మని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకుంటూ చక్కటే సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తూ పూర్ణమైనటువంటి విద్యార్థులుగా తయారు చేస్తున్న పాఠశాల యాజమాన్యం వారికి అభినందనలు తెలిపారు,మాజీ ములకలపల్లి జడ్పిటిసి బత్తుల అంజి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాన్ని మర్చిపోకుండా నేటి తరానికి సరిపడే విద్యా విధానాన్ని అనుసరిస్తూ ప్రతిభ వంతులైన విద్యార్థులును తయారు చేస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తూ,భగవంతుడైన విద్యార్థులను ప్రోత్సహిస్తామని,తాలకు తమ వంతు సహకారం అందిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కోఆర్డినేటర్ శ్రీ చింతగ్రంధి కృష్ణమూర్తి,పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు పర్ధం నరసింహారావు,కార్యదర్శి తాండ్ర ప్రభాకర్ రావు,పీఠం పర్యవేక్షకులు వెల్లంకి మురళీకృష్ణ వెటర్నరీ డాక్టర్ సాయి కృష్ణ,లయన్స్ క్లబ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వర రావు,కార్యదర్శి లయన్ రేపాక ప్రసాదరావు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

-మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

ప్రజా గొంతుక పెద్దపల్లి :



మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగిఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, పిల్లల సంరక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు, పోష్ చట్టం, పి.సి. -పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించాలి, గుడ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు వివరించారు. పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం గురించి అవగాహన కల్పించామని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష , 10 వేల రూపాయలు జరిమాన విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం వైద్య శాఖ అధికారులు అడపిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.విజయ రావు, వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, డిపిహెచ్.ఎన్.ఓ. డోరుకమ్మ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భ్రూణ హత్యలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ.....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

మన సమాజంలో భ్రూణ హత్యలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.

గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఎన్.టి.పి.సి మిలీనియం హాల్లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావ్, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు వైద్య అధికారులకు పిసిపి ఎన్ డిటి యాక్ట్ పై నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, సమాజంలో లింగవివక్షతకు వ్యతిరేకంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అమ్మ కడుపు నుండి వివక్షతకు గురవడం దారుణమని, సమాజంలో ప్రతి ఒక్కరూ లింగ వివక్షతకు వ్యతిరేకంగా కృషి చేయాలని తెలిపారు.

భ్రూణ హత్యల కారణంగా స్త్రీల సంఖ్య వేగంగా పడిపోతుందని, భ్రూణ హత్యల నివారణకు ప్రభుత్వం 1994 లో పీసీ పిఎన్ డీటీ యాక్ట్ తీసుకోచ్చిందని , దీని ప్రకారం లింగ నిర్ధారణ చేసిన గర్భ స్రావాలు చేయించిన ఇరువర్గాలు శిక్షార్హులు అవుతారని అదనపు కలెక్టర్ తెలిపారు.

మొదటిసారి తప్పుకు 3 సంవత్సరాల జైలు, 10వేలు జరిమానా, రెండవ సారి తప్పు చేస్తే 5 సంవత్సరాల జైలు, 50 వేలు జరిమాన విధించే అవకాశముందన్నారు.

అమ్మ కడుపులో ఉన్న ఆడపిల్లలను సంరక్షించాలని, పురుషులతో సమానంగా మహిళలను సైతం పెంచాలని అవగాహన కల్పించాలని ప్రతి ఆడపిల్లకు తప్పనిసరిగా విద్య అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, విధ్య మహిళకు విలువైన ఆస్తి అన్నారు. బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు,సామాజికంగా, ఆర్థికంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నివారించాలని అన్నారు.మానసిక ఒత్తిడికి లోనైన వారి సహాయార్థం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిందని, మానసికంగా ఆందోళన చెందుతున్న వ్యక్తులు 144617 నెంబర్ ఫోన్ చేస్తే వారికి సరైన కౌన్సిలింగ్ సలహాలు అందించి వారిని సంరక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు.పిల్లల సంరక్షణ, పునరావాసం కోసం 1098, వృద్ధులకు సేవలు అందించడం కోసం 1456, దివ్యాంగుల కోసం 11326, స్వీప్ ప్రోగ్రామ్ కోసం 1950, సైబర్ క్రైమ్ బాధితుల కోసం 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఈ నెంబర్లను ప్రజలకు అవగహాన కల్పించాలని సూచించారు.







జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కో ఆర్డినేటర్ దయ అరుణ, డిప్యూటి డిఎం హెచ్.ఓ. కృపా బాయ్, డిసిపివో ఫర్వీన్ , పెద్దపల్లి సిడిపివో కవిత, రామగుండం సిడిపివో జి. స్వరూప రాణి, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్,వడ్డేపల్లిపోలీస్,స్టేషన్,నుసందర్శించిన జిల్లా ఎస్పీ రితిరాజ్.

ప్రజా గొంతుక న్యూస్/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

(13)మందినుండిపిర్యాదులను స్వీకరించి చట్ట ప్రకారంపరిష్కరించాలని జిల్లాఎస్పీరితిరాజ్,పోలీస్అధికారులనుఆదేశించారు.

ప్రజలకు మరింత చేరువ అయ్యేలాపోలీస్,విధులు ఉండాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బాధితులకు బరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకుసూచించారు. శాంతి నగర్ పోలీస్ స్టేషన్,నుసందర్శించిగతంలో నమోదు అయిన కేసులను పరిశీలించారు. గత సంవత్సరం నాన్ గ్రేవ్ కేసులలో యుఐ లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించివారికిసంబంధించినసాక్ష్యాధారాలను సేకరించిపక్బందీగావిచారణ పూర్తి చేసి ఫైనలైజ్ చెయ్యాలనిఎస్పిఅన్నారు. కోర్టులలో చార్జిషీట్ వేసిన కేసులలో వెంటనే సిసినెంబర్లన్,పొందాలన్నారు.కేసులనుచేదించడం లో మంచి ఎఫర్ట్స్ పెట్టాలనిఎస్పైకీసూచించారు. ప్రాపర్టీ కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనిచేయనిసిసికెమేరాలనువెంటనేపునరుద్ధరించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సిసి కెమెరాలఏర్పాటుకు ప్రజలనుప్రోత్సహించేలా కృషిచేయాలన్నారు.మున్సిపాలిటీ స్థానికులతో మాట్లాడి ఎంట్రన్స్ దగ్గర సిసి కెమేరాలు ఏర్పాటు చేయించా లని ఎస్పీ అన్నారు.ఆయాకేసులలోఎఫ్,ఎస్,ఎల్,రిపోర్ట్స్ పెండింగ్,లేకుండాచూడాలని, వెంటనే రిపోర్ట్స్ తెప్పించుకొని కోర్టు లో చార్జిషీట్,వేయాలన్నారుగతంలోనమోదుఅయిన కేసులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయేతెలుసుకొని,విచారణ పెండింగ్ లో ఉండటానికిగలకారణాలనుపరిశీలించితదుపరి చర్యపైదృష్టిపెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులునిర్వహిస్తున్నారో పరిశీలించారు. ప్రతిరోజు సిబ్బందికి స్టేషన్,లోరోల్ కాల్ నిర్వహించి వారి వారికి కేటాయించిన వీదుల పై బ్రీఫ్ చేయలని ఎస్పీఎస్పైకీసూచించారుపోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయనితెలుసుకొనిప్రాపర్,గాపెట్రోలింగ్,నిర్వహిస్తూదొంగతనాలుజరగకుండాచూసుక ోవాలనిఎస్పీఆదేశించారుడయల్ 100కాల్,రాగానే వెంటనేసంఘటనాస్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలపూర్తిసమాచారం సిబ్బందిఅందరిదగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడుఅందుబాటులోవుంటూప్రజలసమస్యలను



తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలోఎటువంటి జాప్యంచేయకుండాతక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీసూచించారు.గ్రామాలలో సీసీకెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత, డయల్ -100, సైబర్ నేరాలపై ప్రజలతోపాటు, యువతను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదును ఆన్లైన్లో లో ఎంట్రీ చేసి తీసుకున్నా చర్యలను బాధితులకు తెలియజేయాలన్నారు.ప్రజలకు మరింత చేరువ అయ్యేలాపోలీస్,విధులు ఉండాలని , ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగాబరోసాకల్పించాలనీ ఎస్పీ తెలిపారు. వడ్డేపల్లిమండలప్రజలకు అందుబాటులోఉంటానని రెండు రోజుల క్రితం పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించిన విషయం విధితమేవిధినిర్వహణలో భాగంగా వడ్డేపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చిన 13 మంది పిర్యాదు దారుల నుండి ఎస్పీ పిర్యాదులనుస్వీకరించారు.ఫిర్యాదులతో పాటు భూ వివాదాలకుసంబందించి చీటింగ్, చీట్ ఫౌండ్స్ మోసాలు,భర్తలవేదింపులు,మిసింగ్,కేసులు,ప్లాట్ల కబ్జాలు, దౌర్జన్యంగా ఇతరుల ప్లాట్ లోకివచ్చి బెదిరించుట పిర్యాదులు రాగవచ్చినప్రతిపిర్యాదు పై పకడ్బందీగావిచారణ చేసి వెంటనే చట్టప్రకారం పరిష్కరించాలని ఎస్సై, సిఐనీ ఆదేశించారు. ఈకార్యక్రమంలోడి.ఎస్పీ శ్రీ కె.సత్య నారాయణ, శాంతి నగర్ సి.ఐరత్నం, శాంతినగర్,ఎస్సైసంతోష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌పై వెళ్తున్న వ్యక్తిపై కత్తితో దాడి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బల్మూర్ మండలానికి చెందిన బత్తుల వినోద్ పై మైలారం గేటు వద్ద వెనుక నుండి పల్సర్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైకుపై వెళ్తున్న వినోద్ పై కత్తితో దాడి చేశారు.సంఘటన బుధవారం రాత్రి 9 గంటల సమయంలో చోటుచేసుకుందని బాధితుడు మీడియాకు తెలిపారు. తను తెలిసిన సమాచారం మేరకు అచ్చంపేటకు కిరాణా సామాను విషయం వచ్చి చీకటి పడుతున్న సమయంలో ఇంటికి వెళ్తుండు. మార్గమధ్యలో సీతారాం దర్గా వద్ద బైక్ కు అతి సమీపంగా ఓవర్ టేక్ చేసినప్పుడు... ఇప్పుడే కాస్త నాకు ఏదో జరుగుతుందని అనుమానం పడ్డాడు. బల్మూరు వైపు వెళుతున్న వాహనాలను ఆసరాగా చేసుకుని వెళ్తున్న క్రమంలో మరోసారి మైలారం గేటు వద్దకు చేరుకోగానే అతివేగంగా పల్సర్ బైక్ పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు హెల్మెట్ ధరించి కత్తితో వీపు పై, తొడకు రెండు చోట్ల దాడి చేశారని, ఆ కత్తి తొడ భాగంలో దూసుకుపోయిందన్నారు. ఈ క్రమంలో వారు వెంటనే అక్కడి నుండి పారిపోయారని తదుపరి స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో వారి సహకారంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నానని బాధితుడు వాపోయాడు.

ప్రేమ వ్యవహారమే కారణమా..?

గాయపడిన బత్తుల వినోద్ అచ్చంపేట ప్రాంతంలోని ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డారని, వారిద్దరూ పెద్దలను ఒప్పించి వివాహం చేసుకోవాలనుకున్నారు. ఈ క్రమంలో అమ్మాయి తల్లిదండ్రుల నిరాకరించినట్లు బంధువుల ద్వారా తెలిసింది. అయితే వినోద్ పై దాడి జరగడానికి ప్రేమ వ్యవహారమే అయి ఉంటుందని, వీరిద్దరి ప్రేమ లో మరో వ్యక్తి ప్రమేయం గాని, అమ్మాయి తల్లిదండ్రుల పై అనుమానాలు ఉన్నాయని బాధితుడి మామ ఆరోపణలు చేస్తున్నారు. గతంలో వినోద్ పై రెండు సార్లు ఎటాక్ జరిగిన విషయంపై బల్మూరు పోలీసులకు చెప్పిన అంతగా పట్టించుకోలేదని బాధితుని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై బల్మూరు ఎస్సై బాలరాజును ఫోన్ ద్వారా ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి వివరణ కోరగా.. గతంలో వంగూరు మండల పరిధిలో వినోద్



పై దాడి జరిగిన, మరోసారి దాడికి ప్రయత్నం జరిగిన ఓరల్ గా చెప్పారు గానీ రాతపూర్వకంగా ఇలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని ఎస్సై తెలిపారు. ఈ రాత్రి అతనిపై దాడి జరిగిన తర్వాత నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చారని ముందుగా ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోమని, అక్కడికి వచ్చి ఫిర్యాదు స్వీకరిస్తామని సూచించామన్నారు.

# బేటి బచావో బేటి పడావో ఐఈసి మెటీరియల్ కొరకు టెండర్ సమర్పణ గడువు ....

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఏప్రిల్ 6 వరకు బేటి బచావో బేటి పడావో ఐఈసి మెటీరియల్ కొరకు టెండర్ సమర్పణ గడువు ఉందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పెద్దపల్లి జిల్లా పరిధిలోని మహిళా సాధికారత కేంద్రంలో ఐఈసి మెటీరియల్ సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తిగల టెండర్ దారులు టెండర్ లో పాల్గొనుటకు టెండర్ షెడ్యూల్ ను ఖరీదు వెయ్యి రూపాయలను (డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ , డబ్ల్యూ సి డి %ఁ% స్సీ , పెద్దపల్లి ) పేరు మీద డిడి/బ్యాంకు చెక్కు ద్వారా చెల్లించి ఏప్రిల్ 6 వరకు సాయంత్రం 3 గంటల్లోగా పొందాలని తెలిపారు ఏప్రిల్ 6 సాయంత్రం 5 గంటల్లోపు సీల్డ్ టెండర్ సమర్పించడానికి గడువు ఉందని, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సీల్డ్ టెండర్లు సమర్పించాలని మిగిలిన వివరాలకు కార్యాలయపు పనివేళల్లో 7382452944 ఫోన్ నెంబర్ నందు సమర్పించాలని, ఇట్టి టెండర్ రద్దు మార్పులు చేయి పూర్తి అధికారం కమిటీ చైర్మన్ కు ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలనలో హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి

## సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ ఇ.శ్రీను నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గత సీఎం కేసీఆర్ పాలన ఒకేలా ఉందని సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ ఇ.శ్రీను నాయక్ విమర్శలు చేశారు. చెంగిచెర్ల ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తానని ప్రకటించిన బీజేపీ నేతలకు పోలీసులు వెళ్లనివ్వకుండా గత మూడు రోజులుగా హౌజ్ అరెస్ట్ చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో ఆయన వీడియో రిలీజ్ చేశారు. హిందువులపై కొందరు దాడి చేశారని, బాధితుల వద్దకు వెళ్దామనుకున్నా.. కానీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారన్నారు. ఎంఐఎం నేతలు, ఇతర నేతలు వెళ్లొచ్చు.. కానీ తాము వెళ్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. కాగా నిందితులపై కాకుండా బాధితులపై పోలీసులు వన్ సైడ్ యాక్షన్ తీసుకున్నారని అయన ఫైరయ్యారు. కేసీఆర్ ఎనిమిదో నిజాం అని, ఆయన ఆవిధంగానే ప్రాజెక్ట్ చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనకు.. రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదని ఆయన ఫైరయ్యారు. కేసీఆర్ హయాంలో జరిగినట్లు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తే ఇవాళ చేయొచ్చుని, రేపో.., ఇంకోరోజో.. చేయలేరు కదా అని ఆయన పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత ఏమవుతుందనేది ఆలోచించుకోవాలని హెచ్చరించారు. బాధితులపై రివర్స్ కేసులు పెట్టడం దారుణమని, హిందువులపై వందల మంది దాడి చేయడం అన్యాయమని అయన పేర్కొన్నారు. హిందువులపై పెట్టిన కేసులు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.



# క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన

ప్రజా గొంతుక విలేఖరి చిట్టెల విజయ్ కుమార్

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్**



లిపరిగి నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ పరిగి ప్రజా గొంతుక విలేఖరి చిట్టెల విజయ్ కుమార్ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని, ఆయన చూపిన ప్రేమ, కరుణ, శాంతి అనే సుగుణాలను పాటిస్తే మానవ జీవితాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాయని ఆయన అన్నారు. మానవుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ ఇది జీసస్ మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశం అని ఆయన పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధనలు ప్రపంచాన్ని చాలా ప్రభావితం చేశాయని, యేసు శాంతి, కరుణ ప్రేమతో జీవించారని, యేసు జీవన గమనం నేటికి ఆచరణీయమని అన్నారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు.

# మైనార్టీ బాలికల పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రదర్శన...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

రంగంపల్లి మైనార్టీ బాలికల పాఠశాలలో బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారిచే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాలికలు మహిళా చట్టాలు, మహిళా సంరక్షణ, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, గుడ్, బాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మంథని, రంగంపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు పాల్గొని, వారు తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఎం.డబ్ల్యూ.డి సూపరిండెంట్ ఫర్హాన్, సీనియర్ అసిస్టెంట్ ఆఫ్సన్,ఆర్ట్ టీచర్స్ వాణి, కల్పన, స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును కొనసాగించండి



/ జిల్లా జడ్జీ మహతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువణగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని తెలంగాణ బాలికల విద్యాలయం పిఎం శ్రీ పదకంనకు సెలెక్ట్ అయిన సందర్భంగా జిల్లా జడ్జీ మహతి మాట్లాడుతు బాలికలు ఎల్లప్పుడు స్వతంత్రంగా జీవించాలని, చదువుని ఎన్ని కష్టాలేదురైనా కొనసాగించి చక్కని పాట కూడ పాడి విద్యార్థలకు తగు సూచమలు ఇచ్చారు. మరియు పిఎం శ్రీ పథకంలో పాఠశాల సెలెక్ట్ అయినందుకు అభినందించారు. అదేవిదంగా గైనకాలజిస్ట్ డాక్టర్ అలువేలు విద్యార్దులకు కౌమారదశ గురించి, ఆదశలో కలిగే అనేక మార్పుల గురించి చెప్పారు.మరియు ఆడపిల్లలు ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలో తెలియజేశారు . ప్రిన్సిపాల్ సరోజమ్మ మాట్లాడుతు జడ్జీ,మరియు డాక్టర్ ఇచ్చిన సూచనలను సలహాలను పిల్లలు తప్పకుండ పాటిస్తారని చెప్తు వారిద్దరికి దన్యవాదములు తెలియజేశారు.

# జగ్గన్నగూడెం గ్రామంలో గద్దెల మీద కొలువైన శ్రీ సమ్మక్క, సారక్క ఇలవేల్పుల అమ్మవార్లు.

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 28 :



ములుగు జిల్లాలోని జగ్గన్నగూడెం గ్రామంలో గురువారం రోజున శ్రీ సమ్మక్క, సారక్క ఇలవేల్పుల జాతరను పురస్కరించుకొని ఉదయం 7 గంటలకు కంక వనం తెచ్చిన తర్వాత, సాయంత్రం 4 గంటలకు డప్పు, డోలు నృత్యాల మధ్య వడ్డెలు దేవుడిని గృహ ప్రవేశం చేశారు.ఆలయ ప్రధాన వడ్డెలు తలపతి ఈక లక్ష్మయ్య, సమ్మక్క దేవుని వడ్డే పెనుక సుగుణ, సారలమ్మ వడ్డే యాప వీరలక్ష్మి,వడ్డెలు యాప సాంబయ్య, ఈసం సాంబయ్య, అమ్మవార్లను తీసుకువచ్చి గద్దెల మీద ప్రతిష్ఠ చేశారు. అనంతరం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుమ్మడి భాస్కర్, ఈక కిషోర్, గుమ్మడి మారయ్య, కోటం సమ్మయ్య, ఈక శ్రీనివాస్, యాప అశోక్, మాజీ సర్పంచ్ దబ్బకట్ల రవి, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల నూతన అధ్యక్షుడిగా తాళ్లూరి రంగారావు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో తాళ్లూరి రంగారావు ఇంటి వద్ద చర్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని గ్రామీణ వైద్యులందరూ హాజరై గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, జిల్లా నాయకులుగా ఎన్నో సేవలు అందిస్తున్నటువంటి పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లుని సాల్వతో ఘనంగా సత్కరించి అలానే భత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా పదవీకాలం ముగియడంతో తాను చేసిన సేవలకు గాను వైద్యులు అందరూ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా నాయకులు పందిళ్ళపల్లి. వెంకటేశ్వర్లు, కొప్పుల. రాంబాబు, పోచం. అనంతరాములు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల నూతన అధ్యక్షునిగా తాళ్లూరి రంగారావును, ఉపాధ్యక్షులుగా దాగం. శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సీనియర్ నాయకులు తెలిపారు.

## సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో....

ప్రజా గొంతుక పెద్దపల్లి :

తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో 6, 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కొరకు అదేవిధంగాకరీంనగర్, గౌలిదొడ్డి సిఒఇ లలో 9 వ తరగతిలో రెగ్యులర్ ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21 న జరుగనుంది. దీనికి దరఖాస్తు చేసుకోవటానికి ఆఖరు తేది మార్చి 30 వరకు పొడగించబడింది. కరీంనగర్ సిఓఇలో 80 సీట్లు బాలురకు, 80 సీట్లు బాలికలకు, గౌలిదొడ్డి సిఓఇ లో 80 సీట్లు బాలికలకు 9 వ తరగతిలో కలవు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ సమన్వయాధికారి జె.జె. తెరిసా తెలిపారు. వివరాలకు %షుష్.ంషతీవఅం.ఖఎ.ఆఅ% సంప్రదించగలరు.

## మృతుడి అంత్యక్రియలకు సహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికొన్నే గ్రామంలో కాశ నడిమింటి బాలరాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి పార్థివ దేహానికి పూలమాలవేసి అంత్యక్రియలకు గాను 5000 ఐదువేలరూపాయలు ఆర్థిక సాయం అందించిచారు మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను గ్రామస్తులు శివకుమార్ గౌడ్ ను అభినందించారు అతనితోపాటు ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు యాప చెట్టు ఆగయ్య కొప్పురపు రమేష్ రెడ్డి కాసే బాలస్వామి నడిమింటి అంజయ్య నడిమింటి బాలయ్య కాశ ప్రవీణ్ ఎంటే శ్రీనివాస్ కూరం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్




### -బిఆర్ఎస్ పార్టీ కీలక నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జనగామ బిఆర్ఎస్ పార్టీ కీలక నాయకుడు, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ,కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి ,జంగిటి విద్యనాథ్ ,మేకల రాజు, వేముల వెంకట్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, డిడిగా రమేష్ తదితర జనగామ నేతలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ను సమర్థవంతంగా నిర్వహించాలి...





## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న సమ్మర్ క్యాంప్ లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం వాలంటీర్లు చేస్తున్న బాధ్యత చాలా గొప్పదని, సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు మంచి అంశాలను నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్ క్యాంపులో వారి పేర్లు రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 75 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు చిన్న, చిన్న అంశాలు జీవితంలో గొప్ప మార్పు తీసుకుని వస్తాయని, తన చిన్న తనంలో 7వ తరగతి వరకు సాధారణ విద్యార్థిగా ఉన్న తనపై టీచర్ చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా తాను కలెక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు.

సమ్మర్ క్యాంపులో వాలంటీర్లుగా మనం చేసే పని మనకు గొప్ప ఆత్మ సంతృప్తి అందిస్తుందని, గ్రామీణ స్థాయిలో ఉన్న చిన్న పిల్లల జీవితాల పట్ల మంచి ప్రభావం చూపించే అవకాశం ఉందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు సమ్మర్ క్యాంపులో పాల్గొనే సమయంలో విద్యార్థులతో స్పష్టంగా మాట్లాడాలని, నిర్భయంగా ఉండాలని, మనం నేర్పించాల్సిన అంశాలను పూర్తిగా ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా బోధించాలని అన్నారు. ప్రతి ఆడపిల్ల తనకంటూ సోంత గుర్తింపు సాధించుకోవడం చాలా అవసరమని, ఆడపిల్లలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటినీ సాధించే దిశగా సమ్మర్ క్యాంపులలో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో భారత్ దేఖో టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు.


విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను సైతం బోధించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో పాల్గొని విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎం.ఈ.ఓలు, టీచర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చామలకిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టిక్కెట్ ఇవ్వడం శుభపరిణామం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

జనగామ నియోజకవర్గంలో డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం నుండి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి కి భారీ మెజార్టీ తో గెలిపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ను కేటాయించడం మంచి శుభ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీకి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు సీనియర్ నాయకులకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ కోసం గత 20 సంవత్సరాలుగా సేవ చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు .ప్రతి కార్యకర్త కష్టపడి భువనగిరి ఎంపీగా అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా...

-పి వి రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా మహేందర్ ఎన్నిక.

ప్రజా గొంతుక/ తెలంగాణ బ్యూరో

కరీంనగర్ బార్ అసోసియేషన్ 2024-2025 సంవత్సర కాలానికి గురువారము ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నిక లలో అధ్యక్షులుగా పి వి రాజ్ కుమార్ లింగంపల్లి నాగరాజు 128 పై గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ రెడ్డి గెలుపొందారని ఎన్నికల అధికారి కాసుగంటి మాధవరావు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రఘువీర్ తిరుకోవెల, కార్యదర్శి గా గుగులోతు బీమా, లైబ్రరీ సెక్రెటరీ గా రాజేందర్ కటకం, లేడీ రిప్రజెంటేటివ్ పదవికి రేణుక డి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మూడు పదవులకు మాతంగి రవీందర్ ,వెన్న సుంకే దేవ్ కిషన్, కందుల అరుణ్ కుమార్ లు ,జూనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ మూడు పదవులకు పాస్తాం ఆంజనేయులు ,బెజ్జంకి శ్రీకాంత్, కొండ్రా లక్ష్మణ్ గెలుపొందారని ఎన్నికల అధికారి ప్రకటించారు. కోశాధికారు గా రామగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మడిపల్లి రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులు 1034 ఓటు హక్కు ఉండగా, 872 మంది ఈరోజు ఓట్ హక్కును



వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ నారదస్ లక్ష్మణరావు, మాజీ సుడా చైర్మన్ రామకృష్ణ , ఎన్నికల అధికారికి సహాయకులుగా పల్లెర్ల గోపాలకృష్ణ, మహేందర్ రావు, గౌతమ్ రాజ్, గడ్డం శ్రీనివాస్ వ్యవహరించారు.

# అధికారం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ఘద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

పంటలకు నీళ్లుయకుండా కాలం

గడుపుతే కాలగర్భంలో కలిసిపోతావు సీఎం రేవంత్ రెడ్డి

హామీలకు డబ్బులు ఎక్కడ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


మూడు నెలలకే తెలంగాణ ప్రజలంతా అల్లాడుతుంటే

నీకు ఎందుకు చలనం లేదు

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక/ తెలంగాణ బ్యూరో

:సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముడు నెలలు గడిచిన ఇప్పటివరకు ఏ ఒక్క హామీని పూర్తి చేయలేక చేతులెత్తేసిందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోనీ అమ్మపల్లి దేవాలయం సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు.అనంతరం ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభం సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అమ్మపల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టగా సాధ్యంకానామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా హామీలకు నిధులు లేక మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప చేసింది ఏమీ లేదని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడి రైతుల మనోభావాల తో 111 జీవో ఎత్తివేస్తా మంటూ కాలం గడిపిందన్నారు.రైతులకు ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు.మహిళలకు ప్రతినెలా 2500 హామీ ఎక్కడ అమలు చేస్తున్నారు అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆర్టీసీ సంస్థకు నిధులు కేటాయించకుండా ఉచిత ప్రయాణం పేరుతో ఆర్టీసీ నడ్డి విడుస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల తర్వాత ఆ ఉచిత హామీని సైతం మూలన పడేయడంతో పాటు ఆర్టీసీని ప్రైవేటైజెషన్ చేస్తారనిఆరోపించారు.గత



ఐదేళ్ల క్రితం బీజాపూర్ హైవేను నాలుగు లైన్లు రోడ్లుగా అనుమతి తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు నత్త నడుస్తున్న అని ఆరోపించారు.దేశం బాగుండాలంటే మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులేఖ ఇతర పార్టీ అభ్యర్థుల కోసం వేచి చూస్తున్నారని ఎదవ చేశారు.ఇప్పటికే తాను నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో బిజెపికి మంచి స్పందన ఉందని తాను దాదాపు రెండు లక్షల మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,సామ రంగ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బొక్క వేణుగోపాల్,జిహెచ్ఎంసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,చేవెళ్ల కన్వీనర్ మల్లారెడ్డి,రాజేంద్రనగర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్,దేవేందర్,భాస్కర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ సందేశం

తిరోగమన విధానాలను తిప్పికొడతామని జేఎన్‌యూ యువత రుజువు చేసింది. ప్రతిష్టాత్మకమైన ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ఎన్నికల్లో వామపక్ష విద్యార్థుల కూటమి సాధించిన విజయమే దీనికి నిదర్శనం. మేధావులకు నిలయమైన ఈ వర్సిటీలో నాలుగేండ్ల తర్వాత జరిగిన ఈ ఎన్నికలను అంతతేలిగ్గా తీసిపడేయలేం. అందుకే మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో ఆ విద్యార్థులు సాధించిన విజయం దేశవ్యాప్త చర్చగా మారింది. మతోన్మాద బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఏబీవీపీని చిత్తుగా ఓడించి, విద్వేష రాజకీయాలను తిప్పికొట్టి, వామపక్ష విద్యార్థి సంఘాలను గెలిపించిన వర్సిటీ విద్యార్థులకు దేశం జేజేలు పలుకుతోంది. వాస్తవానికి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యాకేంద్రాలపై కేంద్రీకరించి పని చేస్తున్నది. దీనికి కారణం ఆ కేంద్రాలలో వామపక్ష, అభ్యుదయ శక్తులు బలంగా ఉండటమే. దీన్ని మార్చడం కోసం జేఎన్‌యూపై అనేక రకాలుగా దాడులకు పాల్పడింది. 'దేశ విద్రోహ శక్తులకు అడ్డా, దేశ వ్యతిరేక శక్తుల కేంద్రం' అంటూ ముద్ర వేయడం మొదలుపెట్టింది. అందులో భాగంగానే అప్పట్లో వామపక్ష విద్యార్థి సంఘ నాయకుడిని అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపింది. తర్వాత ఎస్ఎఫ్ఐ నాయకురాలు, జేఎన్‌యూ అప్పటి అధ్యక్షురాలు అయిషీ ఘోష్‌పై భౌతికదాడికి పాల్పడి అక్కసు తీర్చుకుంది. మరో నాయకుడు ఉమర్ ఖలీద్‌ను 'రాజద్రోహం' కేసులో నిర్బంధించింది.

నిజానికి దేశంలో ప్రత్యామ్నాయ ఆలోచనలకు, రాజకీయాలకు, చర్చలకు ఈ యూనివర్సిటీ ఒక కేంద్ర బిందువు. అందులో చదువుకున్న విద్యార్థులు నేడు బ్యూరోక్రాట్స్‌గానే కాక, రాజకీయాల్లో, మీడియాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అభ్యుదయ శక్తి అయిన ఈ యూనివర్సిటీ బీజేపీ తిరోగమన ఆలోచనలను సవాల్ చేసింది. ఫలితంగా మోడీ కంట్లో నలుసయ్యింది. దేశానికి గొప్పనాయకత్వాన్ని అందిస్తున్న ఆ యూనివర్సిటీని నిర్వీర్యం చేయపూనుకున్నారు. ఒక్క జేఎన్‌యూనే కాదు దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలను తమ ఆలోచనలకు అనుగుణంగా మలుచుకునేందుకు పథకం రచించారు. తమ మాట వినే వాళ్లను వీసీలుగా నియమించుకొని విద్యా ర్థుల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రగతిశీల భావాలు గల అధ్యాపకులపై కూడా దాడులకు, కక్ష సాధింపులకూ దిగారు.

మోడీ నియంతృత్వ విధానాలపై జేఎన్‌యూ విద్యార్థులు మొదటినుంచి పోరాడుతూనే ఉన్నారు. తమపై ఎన్ని దాడులు చేసినా వెన్ను చూపలేదు. ఈసారి ఎన్నికల్లో కూడా ప్రగతి వైపు నిలబడ్డారు. నూతన విద్యా విధానం-2020ని తెచ్చి విద్యారంగంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుజేయచూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి సవాలుగా నిలిచారు. పేదలకు ఉన్నత విద్యకు దూరంచేసే కుట్రను తిప్పికొట్టగలం అనే నమ్మకాన్ని విద్యార్థిలోకానికి అందించారు. అంతేకాదు ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ, కార్పొరేట్లకు మేలు చేసేందుకే ప్రధాని అయిన మోడీ విధానాలను ఐక్యతతో




తిప్పికొట్టగలమనే ఆత్మవిశ్వాసాన్ని ప్రజలకిచ్చి, దేశానికి దివిటీలుగా నిలిచారు.

ఈ ఎన్నికల్లో మతోన్మాదులను ఎలాగైనా గెలిపించేందుకు ఏబీవీపీకి అనుకూలంగా జేఎన్‌యూ అడ్మినిస్ట్రేషన్ విభాగం తీవ్రంగా శ్రమించింది. అందులో భాగంగా లెఫ్ట్ కూటమి ప్రధాన కార్యదర్శి అభ్యర్థిని పోలింగ్‌కు రెండురోజుల ముందు అనర్హులుగా ప్రకటించింది. అంతేకాదు ఆర్ఎస్ఎస్, బీజేవైఎం కార్యకర్తలు యూనివర్సిటీలోకి చొరబడి విద్యార్థులపై దాడులు చేశారు. లాభం లేకపోవడంతో కేంద్ర మంత్రులే రంగంలోకి దిగి డబ్బు, ఇతర ప్రలోభాలకు గురిచేశారు. అయినా దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని తద్వారా విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యతను జేఎన్‌యూ విద్యార్థులు తమ భుజాలకెత్తుకున్నారు. విద్వేష, హింసా రాజకీయాలను తిరస్కరించి వామపక్ష విద్యార్థి సంఘాలను గెలిపించు కున్నారు. అంతేకాదు 27 ఏండ్ల తర్వాత దళిత విద్యార్థి ధనుంజయుని అధ్యక్షుడిగా ఎన్నుకు న్నారు. ఈ విజయంతో జేఎన్‌యూ వామపక్షాలకు కంచుకోట అని మరోసారి రుజువు చేశారు. అంతే కాదు గత పన్నెండ్లేలో ఎన్నడూ లేనంతగా ఈ ఎన్నికల్లో 73శాతం ఓట్లు పోలవ్వడం మరో గొప్ప విషయం. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, అంబేద్కర్ ఫూలే స్టూడెంట్స్ యూనియన్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్, దళిత్ సంఘ్ వంటి అభ్యుదయ సంఘాలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం ఈ కూటమితో కలిసి రావడం మరో విశేషం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు, విద్వేషాలు, విభజనలు లేని, స్వేచ్ఛ కోసం పోరాడాల్సిన అవసరాన్ని తమ విజయం ద్వారా జేఎన్‌యూ విద్యార్థులు దేశానికి గుర్తుచేశారు. వీరి స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా ఉన్న అభ్యుదయ వాదులు, దళిత బలహీన వర్గాల కలయికతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతో న్మాద బీజేపీని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.